# తెలంగాణలో చారిత్రక,ఆద్యాత్మిక,పర్యాటక వారసత్వ సంపద–మెదక్ చర్చ్ మహాదేవాలయం

## చరిత్ర విభాగం

## స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్ట్ – జిజ్ఞాస ప్రోగ్రాం


విద్యార్ధి బృందం

1) బి.శ్రావ్యగౌడ్ 2) సిహెచ్.శ్రావణి 3) కె.గోవర్ధన్ 4) డి.మానస 5) ఐ.శిరీష

పర్యవేక్షణ

ఎం.గణపతి

M.A.,B.Ed.

డా|| జవ్వాజి విజయ్ కుమార్

M.A.,B.Ed.,Ph.D.,SET.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్



కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్రం,

డిసెంబర్,2020 - 2021.



## కృతజ్ఞతలు

మాకు బృంద పరిశోదనకు అవకాశం కలిపించిన కళాశాల విద్యాశాఖ కమిషనర్ గౌరవనీయులు శ్రీ .నవీన్ మిట్టల్

ఐ.ఏ.యస్.గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.తెలంగాణలో చారిత్రక,ఆద్యాత్మిక,పర్యాటక వారసత్వ సంపద – మెదక్ చర్చ్ మహాదేవాలయంపై బృంద పరిశోదన చేయలన్న మా కోరికను మనించి ఆశీర్వదించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. డా.ఎ.సుధాకర్ గారికి,జిజ్ఞాస కోఆర్డినేటర్ డా.వామన మూర్తి గారికి,ఆర్ట్స్ కళాశాల ఇంచార్జ్ జి.నారాయణ గారికి, చరిత్ర శాఖదిపతి కె.వెంకటేశ్వర్లు గారికి, చక్కటి పరిశోదన అంశాని సుచించి మా వెంట ఉండి మార్గదర్శనం చేసిన చరిత్ర అద్యాపకులు డా.జె.విజయ్ కుమార్ గారికి, ,ఇతర అధ్యాపకులు పి.రవీందర్ గారికి,డా.కె.రాజాగౌడ్ గారికి,మానస మనోహరిని గారికి,సి.హెచ్.నాగరాజు గారికి,ప్రాజెక్ట్ రూపకల్పనలో సహాయపడిన అధ్యాపకులు డా.జె.విశ్వనాథ్ గారికి,నరేశ్ గారికి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునము.ఈ ప్రయత్నం రాబోయే కాలంలో తెలంగాణలో చారిత్రక, ఆద్యాత్మిక,పర్యాటక వారసత్వ సంపద – మెదక్ చర్చ్ మహాదేవాలయంపై సమగ్రమైన పుస్తకం రావడానికి దోహద పడగలదని ప్రగాడంగా విశ్వసిస్తునాము

విద్యార్థి పరిశోధక బృందము

బి.శ్రావ్యగౌడ్.(బి.ఏ.ప్రథమ సంవత్సరం)

కె.శ్రావణి.(బి.ఏ.ప్రథమ సంవత్సరం)

కె.గోవర్ధన్.(బి.ఏ.ద్వితీయ సంవత్సరం)

డి.మానస.(బి.ఏ.తృతీయ సంవత్సరం)

ఐ.శిరీష.(బి.ఏ.ద్వితీయ సంవత్సరం)

## విషయ సూచిక

1.పరిశోధనాంశం

2.మెదక్ భౌగోళిక పరిస్థితులు

3.పరిధి

4.గత పరిశోధనలు

5.పరిశోధనకు ఉపకరించు ఆధారాలు

6. పరిశోధనా ఉద్దేశ్యం

7.పరిశోధనా లక్ష్యం

8.పరిశోధనా పద్ధతి

9.మెదక్ చర్చ్ కు వెళ్ళే మార్గం

10.మెదక్ చర్చ్ చరిత్ర

11.మెదక్ చర్చ్ నిర్మించడానికి గల కారణం

12.మెదక్ చర్చ్ నిర్మాణం

13.చర్చ్ నిర్మాణంలో వాస్తు,కళాఖండాలు

14.చర్చ్ లోని కిటికీలు ప్రత్యేకత

14.మెదక్ చర్చ్ అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు మరియు మా బృంద పరిశీలనలు

15.ఉపయుక్త గ్రందాలు

**I) పరిశోధనాంశము:** తెలంగాణలో చారిత్రక పర్యాటక పరంగా అభివృద్ధి చెందిన అనేక మందిరాల స్థితిగతులను ధృష్టిలో పెట్టుకుని మా పరిశోధనలో బాగంగా మెదక్ చర్చ్ చరిత్రను వెలుగులోకి తెచ్చి బావి తరాల వారికి అందించుటకు, గత మరియు ప్రస్తుత పరిస్తితులను తెలియజేయుటకు మా పరిశోధన అంశంగా ఎన్నుకోవటం జరిగింది. మెదక్ చర్చ్ యొక్క ఉనికిని చరిత్రను వెలికి తీసి దాని ప్రాముఖ్యతను గూర్చి అధ్యయనం చేయటం జరిగింది .

**Ii) మెదక్ భౌగోళిక పరిస్థితి- పూర్వనామము:** ప్రతి ప్రదేశానికి ఒక చరిత్ర ఉంటుంది, విశేషముంటుంది, స్థల పురాణముంటుంది. అలాంటిదే మెతుకు సీమ (మెదక్ చర్చ్) కు ఘనమైన చరిత్ర ఉంది. జిల్లా భూభాగంపై ప్రముఖ రాజవంశస్థులెందరో తమ పట్టును సాధించారు . పాడిపంటలతో , వన సంపదతో తులతూగిన దుర్గం కాబట్టి చరిత్ర పొడుగునా రాజులెందరో ఈ భూభాగాన్ని ఆక్రమించారు . మెదక్ జిల్లా దక్కన్ పీఠభూమిలోనిది . కాబట్టి దీనిలో ఎన్నో గుట్టలు, గట్లు ఉన్నాయి .

ప్రాచీన యుగం నుంచి ఆధునిక యుగం వరకు మెదక్ ప్రాంతానికి అనేక పేర్లు కలవు . పూర్వకాలంలో దీనిని “సిద్దాంతపురం” అని, శతవాహనుల కాలంలో “మంజీరికా దేశం” అనీ, రాష్ట్రకూటుల కాలంలో “నాగభూమి” అని బహమనీలకు పూర్వం “సాదాపూర్” అనీ , కుతుబ్ షాహీల కాలంలో “గుల్షణబాద్” అనీ అసఫ్ జాహీల కాలంలో “మెతుకు సీమ” గా అనంతరం “మెదక్” గా పేరుగాంచింది . మెతుకుసీమ మంజీర పరీవాహక ప్రాంతం కావటంతో ఇక్కడ సన్నని వరిధాన్యాన్ని పెద్ద ఎత్తున పండించటం వల్ల దీనికి అన్న సంవృద్దిని బట్టి “మెతుకుసీమ” గా అనంతరం “త” కారం ఉచ్చారణలో సౌకర్యాన్ని పొంది మెతుకు “మెదక్” గా మారింది .

**Iii) పరిధి:** తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో మెదక్ పట్టణంలో బాగా ప్రాచుర్యం పొందిన ఒకే రోజులో దర్శించదగిన పర్యాటక ప్రాంతమైన "మెదక్ చర్చ్" చరిత్రను, శిల్పకళా వైభవాన్ని, ఇతర విశేషాలను అధ్యయనం చేయటం కోసం ఈ ప్రాంతమును మాత్రమే మా పరిశోధన అంశంగా ఎంచుకోవటం జరిగింది.

**Iv) గతపరిశోధనలు:**ఇటీవలి కాలంలో భారతదేశంలోనూ,తెలంగాణలోనూ ప్రాంతీయ చరిత్రలపై కొంతమంది ప్రముఖులు,మేధావులు పరిశోధనలు చేశారు.వాటిలో ముఖ్యమైనవి ఆచార్య పి.వి.పరబ్రహ్మశాస్త్రి గారి"ది కాకతీయాస్"(1978)అను ఆంగ్ల గ్రంథం,బి.యన్.శాస్త్రి గారి"ఆంధ్రదేశ చరిత్ర - సంస్కృతి" (1990),ఆచార్య యం.రాధాకృష్ణ శర్మ గారి"టెంపుల్స్ ఆఫ్ తెలంగాణ"(1972),యం.వి. రాజగోపాల్ గారు " ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ గెజిటిర్"(1978), ఈ . బలరాం మూర్తి గారు "ఆంధ్రప్రదేశ్ దర్శిని", మాణిక్య ప్రభు గారి " మెదక్ జిల్లా గ్రామ నామాలు"(1995), పి.వి.పరబ్రహ్మ శాస్త్రి గారి " మెదక్ డిస్ట్రిక్ట్ ఇంస్ట్రక్షన్స్", శాస్త్రుల రఘునాధ శర్మ గారి " మెదక్ జిల్లా విజ్ఞాన సర్వస్వం" తో పాటు తెలంగాణ ప్రభుత్వం టూరిజం శాఖ వారు ప్రచురించిన వ్యాసాలు,మ్యాగ్జైన్ లు, జనరల్స్ మరియు వార్తా పత్రికలు మొదలైనవి .

**V) పరిశోధనకు ఉపకరించు ఆధారాలు:** మెదక్ జిల్లాలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాల చరిత్రను తెలుసుకునేందుకు ఈ పరిశోధనలు దోహదపడుతున్నవి. అవి బి.యన్.శాస్త్రి గారి "గోల్కొండ చరిత్ర- సంస్కృతి",చిదిరే లక్ష్మణ శాస్త్రి గారి " "మెదక్ రాజుల చరిత్ర", మల్యాల దేవిప్రసాద్ గారి " మెదక్ కవుల చరిత్ర" డాక్టర్ మేడవరపు అనంతకుమార శర్మ గారి " దోమకొండ సంస్థాన కవులు" , టి.మాణయ్య గారి "పొట్లం చెరువు చరిత్ర", మాణిక్య ప్రభు గారి " మెదక్ జిల్లా గ్రామ నామాలు", శాస్త్రోల్ల రఘునాధ శర్మ గారి " మెదక్ జిల్లా విజ్ఞాన సర్వస్వం ", కాళిదాసు గారి "మెదక్ జిల్లా", యం.శ్రీనివాసాచార్య గారి " మెతుకుసీమ" మొదలైనవి .

**Vi) పరిశోధన ఉద్దేశ్యం:**

- పర్యాటక రంగం అధ్యయనం చేయటంలో ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా తెలంగాణలో పెరుగుతున్న పర్యాటక రంగం యొక్క ప్రాధాన్యత గూర్చి తెలుపుటను ఉద్దేశించి, మెదక్ జిల్లాలో ఏ విధంగా పెరుగుతుంది .
- మెదక్ చర్చ్ చారిత్రక,ఆధ్యాత్మిక, పర్యాటక రంగం యొక్క ప్రాధాన్యతను గూర్చి తెలియజేయుట .
- మెదక్ చర్చ్ లో నిర్మించబడినట్టి భవనాలు , నిర్మాణాలు ,శిల్ప శోభితమైన బొమ్మల ప్రాముఖ్యతను తెలుసుకొనుట .
- మెదక్ చర్చ్ చరిత్రను తెలుసుకొనుట .

## Vii) <u>పరిశోధన లక్ష్యం</u>:

- ప్రధానంగా మా పరిశోధన మెదక్ జిల్లాకు సంబంధించిన చరిత్ర – సంస్కృతిని వెలుగులోకి తీసుకురావటం . సమాచారాన్ని బాహ్య ప్రపంచానికి తెలియచేయటం .
- తెలంగాణ ప్రాంతంలోని చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక చరిత్ర కలిగి ఉన్న మెదక్ చర్చ్ ఘనతను తెలియజేయటం.
- మెదక్ చర్చ్ చారిత్రక ప్రాధాన్యతను ముఖ్యంగా ఈ మహాదేవాలయం దాని విశిష్టతను వెలికి తీసి చరిత్రను అందించటం ముఖ్య ఉద్దేశ్యం .
- మెదక్ చర్చ్ పర్యాటక రంగం అభివృద్ధి అమలుకు గల అవకాశాలను పరిశీలించటం .
- ఆధునిక కాలంలో మెదక్ చర్చ్ విశిష్టతను తెలియజేయుట .
- పర్యాటకులకు కావాల్సిన అవసరాలను తెలియజేయుట,పర్యాటకులు అనుసరించు విధానంను తెలుపుట .

**Viii) <u>పరిశోధనా పద్ధతి</u>:**మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో చారిత్రక,పర్యాటక ప్రాంతమైన మెదక్ చర్చ్ ను అధ్యయనం చేయడం కోసం క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రాథమిక సమాచారంను సేకరించుట జరుగుతుంది. ఈ క్షేత్ర పర్యటన ద్వారా చర్చ్ ను సందర్శించి ఆయా ప్రాంతాల చరిత్రను గూర్చి అధ్యయనం చేయటం జరుగుతుంది.పర్యాటక ప్రదేశం సమగ్ర పరిశోధనకై వివిధ పద్ధతులను ఈ క్రింది విధంగా అనుసరించటం జరిగింది.

**I). <u>ప్రశ్నావళి</u>:** మెదక్ పట్టణ మరియు జిల్లాలోని వివిధ గ్రామాలలోని అనుభవజ్ఞులైన వ్యక్తుల ద్వారా ప్రశ్నావళి రూపంలో కొంత సమాచారం సేకరిచటం జరిగింది.

**ii). పరిశీలన:** మెదక్ చర్చ్ లో క్షేత్ర పర్యటన చేయటంతో పాటు లభించిన చర్చ్ గోడలపై ఉన్న శిల్పాల సమగ్ర సారాంశాన్ని పరిశీలించి సమాచారంను వ్యాఖ్యానించటం జరిగింది.

**iii). ఇంటర్వ్యూ:** ఈ పద్దతిలో మెదక్ ప్రాంతంలో అనుభవజ్ఞులైన వ్యక్తులను విచారించి వారు విన్న చూసిన విషయాలను సమాచారంను స్వీకరించటం జరింగింది.

## మెదక్ చర్చ్ వెళ్ళే మార్గం:

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నుండి 100 కి.మీ ఉంది. JBS నుండి వయా తూప్రాన్ ద్వారా మెదక్ కు బస్సు సౌకర్యం కలదు.మెదక్ నుండి మెదక్ చర్చ్కు బస్సు సౌకర్యం కలదు.JBS వయా నర్సాపూర్ నుండి మెదక్ ద్వారా మెదక్ చర్చ్కు చేరవచ్చు.

**మెదక్ చర్చ్ నిర్మించడానికి గల కారణం**; తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో నిర్మించబడిన కేథిడ్రల్ చర్చ్,ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన క్రైస్తవ మందిరాలలో ఒక్కటి.వాటికన్ సిటిలోని రోమన్ క్యాథలిక్ చర్చ్ మొదటి స్థానంలో ఉండగా,ఆసియా ఖండంలో మెదక్ కేథడ్రల్ చర్చ్ రెండవ స్థానంలో నిల్చింది.ఈ చర్చ్

నిర్మాత "చార్లెస్ వాకర్ ఫాస్స్నెట్".ఇయన క్రైస్తవ మత ప్రచారంలో బాగంగా 1897 మెదక్ పట్టణంలోని చిన్నదైన చాపిల్ చర్చ్ కి బాధిలిపై వచ్చారు. ఫాస్నెట్ కి ఉండడానికి రెండంతస్తుల కేటాయించారు.ఒక రోజు భవనంలో తిరుగుతూ చర్చిని గమనించాడు.అతను ఆరాధించే ఏసుక్రీస్తు మందిరం తనకన్నా తక్కువ స్థాయిలో ఉండడం అపరాధంగా భావించి,పెద్ద చర్చ్ నిర్మించాలని నిర్ణయించుకున్నాడు.1908 సంవత్సరంలో మెదక్ ప్రాంతంలో తీవ్రకరువు వచ్చింది.ఆ సమయంలో ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో బర్మానుండి బియ్యం,ఆహార పదార్థాలు తెప్పించి పనికి ఆహారపథకం పేరున చర్చ్ నిర్మాణం పనులు చేపట్టారు.దీని కారణంగా ప్రాంతంలోని ప్రజలకు చర్చ్ నిర్మాణం పూర్తయ్యే వరకు చేతినిండా పని మరియు ఆహారం లభించింది .

**చర్చ్ నిర్మాణం**: చర్చ నిర్మాణం కోసం ఫాస్నెట్ సుమారు576 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశాడు.1914లో మొదలై 1924 వరకు పూర్తి అయింది.చర్చ్ నిర్మాణ మందిర రూపకల్పన కోసం ఇంగ్లాండ్ లోని తన మిత్రుడు జాన్ బ్రాడ్ షా ముందు తన ఆలోచనను ఉంచాడు.ఆయన చర్చ్ నిర్మాణానికి 200 సమూనాలను గీసి ఇచ్చాడు.అయితే ఏ సమూనాలో నిర్మించాలో అర్థంకాక చర్చ్ నిర్మించాలనుకున్న ప్రదేశంలో ఒక ఎత్తైన గుట్టపై 200 సమూనాలు ఉంచి క్రీస్తుని ప్రార్థించారట.ఆయన ప్రార్ధన ముగించే సరికి అన్నీ సమూనాలు ఎగిరిపోయే ఓకే సమూన మిగిలింది.దాని ప్రకారం నిర్మాణం చేపట్టారు.

**చర్చ్ నిర్మాణంలో వాస్తు,కళాఖండాలు:**చర్చ్ ని 180 అడుగుల ఎత్తులో నిర్మించాలని నిజాం రాజుకు దరఖాస్తు సమరిప్పించారు.అయితే చార్మినార్ 175 అడుగులు కాబట్టి 180 అడుగులకు అనుమతివ్వక 173 అడుగులు అనుమతించారు.చర్చ్ ప్రధాన గోపురం 173 అడుగులు.చర్చ్ వెడల్పు 100 అడుగులు,చర్చ్ పొడవు 200 అడుగులు.దీనిని పూర్తిగా రాతితో మరియు డంగుసున్నం ఉపయోగించి పటిష్టంగా నిర్మించారు.చర్చ్ అంతర్భాగం ప్రాచీన రోమ్ నిర్మాణ శైలి అయిన గోతిక్ శైలిని పోలి ఉంటుంది. విశాలమైన ప్రదాన ప్రార్ధనా మందిరంపై కప్పు,ప్రాకారాలు, ప్రధాన వేధిక ఎత్తైన స్తంభాలు,ప్రవేశ ద్వారాలు.వాస్తు శిల్పి

''థామస్ ఎడ్వర్డ్ ''.దేశ విదేశ నిర్మాణ రంగ నిపుణుల పర్యవేక్షణలో కళాత్మకంగా నిర్మితమయ్యాయి.చర్చ్ లోపల నేలపై అక్షరణీయమైన ఫ్లోరింగ్ కోసం ఇంగ్లాండ్ నుండి తెప్పించిన ఎరుపు,గోధుమ,నలుపు రంగు రాళ్ళను అమర్చారు.ఏ కాలంలో అయినా చల్లగా ఉండడం మరియు అడుగుల శబ్ధం కూడా రాకపోవడం ఈ బండరాళ్ళ ప్రత్యేకత. ప్రదాన వేధికపై పరిశుద్ధ బల్ల వెనుకగోడకు అమరుచిన పాలిష్ స్టోన్ ను ఇటలీ నుండి తెపించారు. ప్రధాన వేదికపై ఉండే ప్రభువు భోజన బల్ల రంగూను టేకుతో కళాత్మకంగా తయారు చేయబడింది. బైబుల్ పటన వేధిక దేవధారు కర్రతో పక్షీరాజు రూపంలో ఎంతో అధ్భూతంగా అమర్చారు. చేగోస్లేవియా ధేశానికి చెందిన కలప పనివారు వీటిని తయారు చేశారు.గురువులు కూర్చునే బళ్ళలు గులాబికర్రతో తయారుచేశారు.40 రోజుల ఉపవాస దీక్షకి గుర్తుగా చర్చ్ లో 40 స్తంభాలు మరియు యేస్తుక్రీస్తు 12 మంది శిష్యులకు గుర్తుగా 12మెట్లు నిర్మించారు.

**చర్చ్ లోని కిటికీలు ప్రత్యేకత :**క్రీస్తు జీవితంలోని ప్రధాన ఘట్టాలను ఎంతో కళాత్మకంగా కళ్ళకు కట్టేలా అద్దాల కిటికీళ్ళో పొందుపరచడం విశేషం.ఇంగ్లాండ్ కి చెందిన ప్రముఖ చిత్రకారుడు''పాలిష్ బరీ స్టెయిన్ గ్లాస్'' ముక్కలతో ఈ కిటికీలను రూపకల్పన చేశాడు.



3 దశలలో వీటిని ఏర్పాటు చేశారు.ఉత్తరంగా ఉన్న కిటికీపై క్రీస్తు ఆరాధనకు సంభంధించిన దృశ్యాలు అమర్చారు.తూర్పువైపు ఉన్న కిటికిపై క్రీస్తుజననానికి సంభంధించిన దృశ్యాలు పొందుపరిచారు.పడమర ఉన్న కిటికిపై సిలువపై వేలాడుతున్న దృశ్యాలు అమర్చారు.బయటి నుండి సూర్యకాంతి పడినప్పుడు మాత్రమే చర్చ్ లోపలి నుండి చూస్తే కిటికీ అద్దాలలో నిక్షప్తమైన దృశ్యాలు అగుపించడం ప్రత్యేకత.ఇక్కడికి వివిధ రాష్ట్రాలు,దేశాల నుండి పర్యటకులు వస్తారు. ఎలాంటి కుల,మత బేధాలు లేకుండా అందరు దీన్ని సందర్శిస్తారు. 1964 డిసెంబర్ 25న మొదటి క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి.చర్చ్ నిర్మాణంలో నేటి ఇంజనీర్ల ఊహాకంధని నిర్మాణ నైపుణ్యానికి ప్రత్యేకం.

**xi) పర్యాటక కేంద్రంగా అభివృది చెందడానికి మా బృంద పరిశీలనలు మరియు సూచనలు:**

i) రవాణా వ్యవస్థ మెరుగు పరచాలి.

ii) యాత్రికుల వివరాలను పొందు పరిచే హాజరు పట్టికను ఏర్పాటు చేయాలి.

iii) చర్చ్ వివరాలను తెలపడానికి గైడ్ ను ఏర్పాటు చేయాలి.

iv) చర్చ్ వివరాలను తెలియపరిచే బోర్డులు,సూచీలు ఏర్పాటు చేయాలి.

v) చర్చ్ ఘన చరిత్రను తెలిపె డాక్యుమెంటరీ ప్రదర్శించాలి.

vi) సౌండ్ అండ్ లైట్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలి.

vii) తరచూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

viii) చర్చ్ ఆవరణములో ఆధునిక పద్ధతిలో త్రాగునీటి వసతి,మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

ix) పార్క్ అబివృది చేయాలి.

x) వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలి.

xi) గ్రంధాలయంను అభివృద్ధి చేయాలి.

**ముగింపు:** మెదక్ చర్చ్ చారిత్రక,ఆద్యాత్మిక,పర్యాటక వారసత్వ సంపదకు నిలయంగా మారింది.ఆసియా ఖండంలో పెద్దది అయిన చర్చ్ నుండి తూర్పు కు చూస్తే మెదక్ పట్టణ అందచందాలు,పడమర చూస్తే మంజీర నది పరవళ్ళు,దక్షిణంగా చూస్తే హల్ది వాగు సవ్వళ్ళు,ఉత్తరంగా చూస్తే కొండల మధ్యన పోచారం ఆభయరణ్యం అందచందాలు పర్యాటకులను మత్రముగ్ధుల్ని చేస్తున్నాయి.

**ఉపయుక్త గ్రంథసూచి**

1.ఆంధ్రప్రదేశ్ దర్శిని-I -వై.వి .కృష్ణారావు

2.ఆంధ్రుల చరిత్ర –II -కంభంపాటి సత్యనారాయణ

3.మెదక్ - రవీందర్

4.మెదక్ జిల్లా గ్రామనామాలు -మాణిక్య ప్రభు

5. మెతుకు రాజుల చరిత్ర - లక్ష్మణ శాస్రి

6.మెతుకు సీమ -సి . శ్రీనివాస చార్యులు

7.మెదక్ మండల సాహిత్య చరిత్ర -మల్యాల దేవిప్రసాద్

8.యయాతి చరిత్ర -పొన్నెకంటి తెలగానచార్యుడు

9.మెదక్ జిల్లా - కాళిదాసు

10.మెదక్ శాసనాలు -పి.వి. పరబ్రహ్మ శాస్రి

11.మెదక్ జిల్లా విజ్ఞన సర్వస్వం - శాస్త్రోల రఘురామ శర్మ

12.ఆంధ్రప్రదేశ్ లో కోటలు - యన్.ఎస్. రామచంద్ర మూర్తి

13.తెలంగాణ చరిత్ర - వకుళాభరణం

# ధన్యవాదాలు